


ప్రార్థనలు చేస్తున్న తమిళ దర్శకుడు శంకర్

పల్లె బాట



నేడు భోగీ మంటలతో సం'క్రాంతి'!
267 ఆర్‌టిసి బస్సుల కేటాయింపు

పట్టణం పల్లెబాట పట్టింది. తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి. ఇటువంటి ప్రాకృతిక, సాంస్కృతిక పండుగను ఇంటిల్లిపాదీ జరుపుకోనుండడంతో పట్టణ, నగరాలనే తేడా లేకుండా ఖాళీ అవుతుండడం గమనార్హం. దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి పెద్దఎత్తున ప్రజానీకం గ్రామాలకు పరుగుపెడుతోంది. ఆంధ్రుల అతిపెద్ద పండుగ సంక్రాంతి. ఇటువంటి ప్రాకృతిక మార్పులతో కూడిన వర్ధంతి తరాల తరబడి సంప్రదాయంగా వస్తోంది. నవంబర్, డిసెంబర్ నెలల నుంచే ప్రజానీకం బస్సులు, రైళ్లు, విమాన రిజర్వేషన్లు చేసుకోవడం తెలిసిందే. ముందుజాగ్రత్త లేకపోతే మరో సంక్రాంతి కోసం వేచి చూడాల్సిందే.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో సంక్రాంతి లక్ష్మీ పరుగులు పెడుతోంది. ఉమ్మడి జిల్లాలోని 4,444 గ్రామ సీమలకు నిండుదనాన్ని చేకూర్చింది. తెలుగింట పెద్ద పండుగ కావడంతో దేశంలోని పలు పట్టణాలు, నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నెల 11 నుంచి పాఠశాలలు సెలవులు ప్రకటించ చడంతో పట్టణాలు, నగరాల్లోని ఉంటున్న గ్రామీణుల పిల్లలు, ఆత్మీయులు క్రమంగా పల్లెబాట పట్టారు. దేశం ఆత్మ గ్రామ సీమల్లో దాగి ఉందనేది మహాత్మాగాంధీ వాక్కు నిజరూపం దాల్చుతోంది. దేశంలోని ప్రధాన నగరాలైన చెన్నయ్, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్ లాంటి ప్రధాన నగరాల నుంచి పలువురు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. జిల్లా కేంద్రాల్లో ఉంటున్న ఉద్యోగులు గ్రామాలకు బయల్దేరారు. దేశంలోని ప్రధాన నగరాల్లో గ్రామీణుల పిల్లలు సాఫ్ట్‌వేర్లు, ఇంజినీర్, కాంట్రాక్టర్లు, వ్యాపారాలు, వివిధ రకాల ఉద్యోగాల్లో ఉంటున్నారు. అందరికీ సంక్రాంతి ప్రధాన పండుగ కావడంతో బస్సులు, రైళ్లు, ఇతర ప్రయివేటు వాహనాల్లో రద్దీగా మారాయి. జిల్లాలో నవంబర్‌లో సంభవించిన వరద ముంపు ధాయిలు సద్దుమణగలేదు ఫలితంగా రైతన్నలు ఆర్థిక పరిస్థితి నిరాశాజ నకంగా కనిపిస్తోంది. సంక్రాంతికి పంట దిగుబడులు చేతికందేవి. ఇప్పటికి వరి దిగుబడులు ఆశాజనకంగా రావడంతో మోస్తరు క్రయవిక్రయాలు ఊరటనిచ్చింది.

సంక్రాంతిని పురస్కరించుకుని ఆర్టీసీ 267 సర్వీసులను నడుపుతోంది. ఈనెల నుంచి 17వ తేదీ వరకు ఆర్టీసీ రాకపోకల షెడ్యూల్‌ను ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ ప్రకటించారు. అయితే ఈసారి ఛార్జీల పెంపు లేకపోవడం స్వల్ప ఊరటను కలిగించినట్లు తెలుస్తోంది. షెడ్యూల్‌లో భాగంగా 10వ తేదీన చెన్నయ్, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ ప్రాంతాలకు 18 బస్సులు, 11న 26, 12న 41, 13న 43, 14న ఒక బస్సు చొప్పున కేటాయించారు. తిరుగు ప్రయాణం నిమిత్తం ఈ నెల 15వ తేదీన 20, 16న 77, 17న 32, 18న తొమ్మిది చొప్పున సర్వీసులు నడుపుతు న్నట్లు ప్రకటించారు. వీటితోపాటు జిల్లా కేంద్రం నుంచి తిరుపతి, నెల్లూరు, కర్నూలు ప్రాంతాలకు అదనపు బస్సులు నడుపుతుండడం గమనార్హం.

పెద్దదర్గాలో దర్శకుడు శంకర్ ప్రార్థనలు

ప్రజాశక్తి కడప అర్బన్

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కడప అమీన్ పీర్ దర్గాలో ప్రముఖ సినీ దర్శకుడు శంకర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం దర్గాకు విచ్చేసిన ఆయనకు సంప్రదాయం ప్రకారం దర్గా ముజావర్లు ఘన స్వాగతం పలికారు. పత్యేక ప్రార్థనలు నిర్వహించి దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ప్రార్థనలలో ఆర్ట్ డైరెక్టర్ ముత్తు రాజు, అసోసియేట్ డైరెక్టర్ భరత్, కో-డైరెక్టర్ సుందర్‌రాజ్, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు టాక్స్ పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్


సమావేశంలో మాట్లాడుతున్న చంద్రారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నుంచి 30 శాతం రోడ్ టాక్స్‌ను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు నగర అధ్యక్షులు పి.చంద్రారెడ్డి, కడప లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సిఐటియు నగర కార్యదర్శి మహబూబ్ తార డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని పాత బస్టాండ్‌లో ఉన్న సిఐటియు నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రవాణా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు సగటున 30 శాతం పైనే ఈ భారం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఉన్న టాక్స్‌ను విపరీతంగా పెంచ డం వల్ల అన్ని రకాల సరుకు రవాణా మీద తీవ్ర భారం పడే ప్రమాదముందని చెప్పారు. రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, దీన్ని గట్టెక్కిచ్చే చర్యలు చేపట్టక పోగా పన్నుల భారంతో సతమతమయ్యేలా చేయటం ప్రభుత్వానికి ఏమాత్రం తగదని విమర్శించారు. ఇప్పటికే అధిక ధరల వాహనాల మీద రకరకాల భారాలు మోపటం వల్ల కార్మికులకు ఉపాధి తగ్గే అవకాశం ఉందన్నారు. భారీగా పెంచిన గ్రీన్ టాక్స్‌ను తగ్గించాలని డిమాండ్ చేస్తుంటే, మళ్లీ రోడ్డు టాక్స్ పెంచడం ఏరకంగా సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇలాంటి విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం ద్వారా సంపూర్ణ మానసిక, శారీరక ఆరోగ్యం లభించడంతో పాటు ఫిట్ నెస్ లభిస్తుందని ఎస్‌పి కె.కె.ఎన్. అన్బు రాజన్ పేర్కొన్నారు. ఈ నెల 9 నుంచి ప్రారంభమైన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2023 శుక్రవారంతో ముగిసాయి. ముఖ్య అతిథిగా ఎస్‌పి హాజరయ్యారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో తొలుత 6 పోలీస్ సబ్ డివిజన్ల నుంచి పాల్గొన్న పోలీసు క్రీడాకారుల మార్చ్ పాస్ట్‌ను తిలకించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమ్‌గార్డు, కానిస్టేబుల్ మొదలు డిఎస్‌పి స్థాయి అధికారుల వరకూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. జిల్లా పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2021 పండుగ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగాయని సంతోషం వ్యక్తం చేశారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజూ చురుగ్గా విధులు నిర్వర్తించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసేలా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది క్రీడల్లో మహిళా పోలీసు సిబ్బంది భాగస్వామ్యం అధికంగా ఉండటం శుభ పరిణామమని తెలిపారు. క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారని, మున్ముందు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా ఎస్‌పి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎఎస్‌పి ప్రేర్ణాకుమార్, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎఆర్ డిఎస్‌పి రమణయ్య, జిల్లాలోని డిఎస్‌పిలు, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, నగరంలోని సిఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, అసోసియేషన్ సభ్యులు, పోలీసు, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలు మానవ బంధాలకు ప్రతీకలు

ప్రజాశక్తి - కడప అర్బన్


లక్ష్మీరెడ్డి ని సన్మానిస్తున్న బాలదాసు

పండుగలు మానవ బంధాలకు ప్రతీకలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు పేర్కొన్నారు. శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రైతు, రైతు సంఘం నాయకుడు, టిడిపి సీనియర్ నాయకులు జి. లక్ష్మిరెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా బాలదాసు మాట్లాడుతూ రైతులు, రైతు కూలీలు పండించిన పాడిపంటలను ఇంటి ముంగిట రాసులుగా పోసి సిరి సంపదలతో ఆనందాలతో మూడు రోజుల భోగి, కనుమ, మకర సంక్రాంతి పండుగతెలుగు ప్రజలకు అత్యంత పెద్ద పండుగ అన్నారు. పాడి పంటలు పల్లెలకు జీవనాడని, సంక్రాంతి పండుగ రైతులకుఅత్యంత ప్రాముఖ్యం కలిగిన పండుగని చెప్పారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేందుకు రైతులు, వ్యవసాయ కూలీలు అన్ని వర్గాల ప్రజలు తోడ్పాటు అందించాలని కోరారు. సన్మానించిన వారిలో న్యాయవాది నగర ఉపాధ్యక్షులు లింగాల శివశంకర్ రెడ్డి, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షేక్. ఇమ్రాన్, దూదేకుల సంఘం నాయకుడు అజ్మతుల్లా, పాస్టర్ మాణిక్యం పాల్గొన్నారు.

కెవి బస్సు డ్రైవర్లకు సంక్రాంతి కానుక

కడప : కడప కేంద్రీయ విద్యాలయ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్రీయ విద్యాలయ వద్ద కె.వి బస్సు డ్రైవర్లు ఏడుగురికి సంక్రాంతి కానుకలు అందజేశారు. ప్రతి సంవత్సరమూ కె.వి పేరెంట్స్ అసోసియేషన్ తరపున డ్రైవర్లకు, స్కూల్లో పనిచేసే సెక్యూరిటీ సిబ్బందికి, అటెండర్లకు సంక్రాంతి కానుక చేయడం ఆనతిగా పెట్టుకున్నట్లు కేంద్రీయ విద్యాలయ పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు జితేంద్ర, సభ్యులు తెలిపారు. ఆ సంప్రదా యాన్ని కొనసాగిస్తూ సంక్రాంతికి డ్రైవర్లకు కానుకలు అందజేసినట్లు తెలిపారు.

ఘనంగా పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు

కడప : కమలాపురం టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు నాగరాజుపేట 23వ డివిజన్‌లో అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మారెడ్డిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి.హరి ప్రసాద్, 23డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి దండు అనిల్ కుమార్, టిడిపి 5వ డివిజన్ ఇన్‌ఛార్జి కొమ్మలపాటి సురేష్, టిడిపి బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు రాంప్రసాద్, ప్రభాస్ ఫ్యాన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు సూదన్‌రెడ్డి, 23డివిజన్ టిడిపి యువ నాయకులు రవిశంకర్ దండు, పూల జగన్, సాయిరాయల్, దండుకార్తిక్, హర్ష నాగరాజు పేట యూత్ పాల్గొన్నారు.


అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేస్తున్న లక్ష్మిరెడ్డి

లోకేష్‌ను కలిసిన నాయకులు

కడప అర్బన్ : యువగలం 400 రోజులు, 4000 వేల కిలోమీటర్లు నడచి తెలుగుదేశం పార్టీ మళ్లీ 2024లో అధికారం చేపట్టాలని నారాలోకేశ్ తలపెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని జిల్లా నాయకులు ఆకాంక్షించారు. శుక్రవారం హైదరాబాదులో నారా లోకేష్‌ను కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకేష్‌ను కలిసిన వారిలో క్రిష్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.పి.సురేష్, రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మలపాటి సుబ్బరాయుడు ఉన్నారు.


లోకేష్‌తో జిల్లా నాయకులు

ఇంక్రిమెంట్‌తో కూడిన ఉద్యోగోన్నతలు కల్పించాలి

కడప అర్బన్ : సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పూర్తిస్థాయి ఇంక్రిమెంట్లతో కూడిన ఉద్యోగోన్నతలు కల్పించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాం సుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవంఇలో ఏపీటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగోన్నతలకు అంగీకారం తెరిపి మూడు నెలలు పూర్తయిన తర్వాతా కేవలం రూ.2,500 ఇన్సెంటివ్‌ను ఇచ్చి తాత్కాలిక ప్రాతిపదికన ఉన్నతపాఠశాలలకు సర్దుబాటు చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు ఇవ్వడం సరైన విధానంకాదన్నారు. ఉత్తర్వుల వల్ల ఉపాధ్యాయులలో గందరగోళ వాతావరణం నెలకొందన్నారు. కోర్టు వివాదాలను సాకుగా చూపి ఇలాంటి అశాస్త్రీయమైన, అసంబద్ధమైన ఉత్తర్వులు జారీచేయడం వల్ల సీనియర్ ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని చెప్పారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్ గురయ్య, ఖాదర్‌బాష, కడప మండల అధ్యక్షుడు ప్రసాదు, చింతకొమ్మదిన్నె మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లాకౌన్సిలర్ రమణ పాల్గొన్నారు.

తాత్కాలిక సర్దుబాటు రద్దు చేయాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు రద్దు చేయాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యాశాఖ ఏడి మునీర్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రూటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇక్బాల్, ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ షేక్.మహమ్మద్ ఇర్షాద్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, ఏపీటీఎఫ్ (257) రాష్ట్ర నాయకులు గురవయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించి బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ ప్రస్తుతం కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉందన్నారు. ఈలోపు ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు చేస్తామని, గతంలో ప్రమోషన్ కోసం విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు హైస్కూల్స్‌లో సర్దుబాటు చేసి వారికి రూ.2,500 చెల్లిస్తామని విద్యా కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారని తెలిపారు. కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇచ్చిన రెండు ఉత్తర్వులు ఒకదానికి ఒకటి భిన్నంగా ఉన్నందున ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళంలో ఉన్నారని చెప్పారు. కాబట్టి ప్రక్రియను మొత్తం వాయిదా వేయాలని కోరారు.

చట్టాలపై అవగాహన అవసరం

కడప : వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ ఎస్. కవిత సూచించారు. శుక్రవారం కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019, ఉచిత న్యాయ సహాయం, న్యాయ సేవల అధికార చట్టం, నాల్సా పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు సురేష్ సహాయం, హారున్, ఓబులాస్ దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

కడప అర్బన్ : భారతదేశపు అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, లీడ్ చాంఫియన్‌షిప్ 2022 విజేతలను ప్రకటించిందని, అందులో నాగార్జున మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థి వెంకట అజయ్‌యాదవ్ ప్రతిభ సాధించారని లీడ్ కో ఫౌండర్ సిఇఒసుమిత్ మెహతా శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లీడ్ చాంఫియన్‌షిప్ 2022 విజేతలకు రూ.10లక్షల పైగా విలువైన బహుమతులు అందజేశామన్నారు. వీటిలో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, గుడీస్ ఉన్నాయని తెలిపారు.

మైనార్టీల సంక్షేమం కోసం కృషి

ప్రజాశక్తి - కడప


మహిళలతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం

ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాష పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని 43వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఏ. శ్రీలేఖ, ఇన్‌ఛార్జి పి.రెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో రవీంద్ర నగర్ సచివాలయం-5 పరిధిలోని రవీంద్రనగర్, కాగితాలపెంట వద్ద గల పలు వీధులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, వైసిపి యువ నాయకులు ఉమైర్, నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్ మెల్విన్ జోన్స్ సేవలు ప్రపంచ వ్యాప్తం

కడప అర్బన్: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్‌ను స్థాపించిన అమెరికాకు చెందిన మెల్విన్ జోన్స్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా అప్రతిహతంగా కొనసాగుతున్నాయని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మానస చిన్నపరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక హోటల్ గ్రాండ్ ఇన్‌లో మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లయన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ సాధారణ ఇన్సూరెన్స్ ఏజెంటుగా జీవితాన్ని ప్రారంభించిన ఆయన సాటి మనిషి అవసరాలు తీర్చడంలోగల ఆనందం గురించి తెలుసుకున్నారని పేర్కొన్నారు. సేవా గుణం ప్రపంచ వ్యాప్తంగా అందరినీ ఆకర్షించడంతో లక్షలాది క్లబ్లు ఏర్పడ్డాయని, నేటికీ విజయవంతంగా సేవలు అందిస్తున్నాయని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి మాట్లాడుతూ క్లబ్ ద్వారా వ్యక్తి, సమాజ నిర్మాణాలు జరుగుతాయని, సహాయ గుణం ద్వారా మనిషిలో నైతిక విలువలు పెరుగుతాయన్నదే లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ అభిప్రాయమన్నారు. ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, లయన్ కొండూరు జనార్ధన రాజు, కొండారెడ్డి, లయన్ చిన్నప్పరెడ్డి, లయన్ రాజశేఖర్, ఓం శాంతి పవన్ కుమార్, నారు నాగరాజ పాల్గొన్నారు.

కోరమాండల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

చాపాడు : సంక్రాంతి సందర్భంగా కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో లక్ష్మిపేటలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 24 మంది పాల్గొన్నారు. మొదటి బహుమతిని బి.పరిమళ, రెండవ బహుమతిని డి.సహస్ర, మూడవ బహుమతిని బి.స్వాతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో సర్పంచు కర్నాటి శ్రీ విద్య, కోరమాండల్ సేల్స్ ఏరియా మేనేజర్ లింగారెడ్డి, సామాజిక కార్యకర్త డి.వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కోడి పందేలు ఆడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి- చక్రాయపేట

సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందేలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ గోవింద్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సంక్రాంతి పండుగన సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. కోడిపందెం, జూదం జోలికి పోవద్దన్నారు. వీటిపై ఏదైనా సమాచారం ఇవ్వాలని సూచించారు.

సంప్రదాయాలకు చిరునామా పండుగలు

ప్రజాశక్తి - కడప అర్బన్


సంక్రాంతి వేడుకలు ప్రారంభిస్తున్న రాజేశ్వరమ్మ

సంప్రదాయాలకు చిరునామా పండుగలు అని కెఎస్ఆర్ఎం కళాశాల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ అన్నారు. శుక్రవారం కళాశాల ఫెస్టివిటీ విభాగం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుల రాజేశ్వరమ్మ హాజరై మాట్లాడారు. మకర రాశిలో సూర్యుడు ప్రవేశించే కాలాన్ని ఉత్తరాయణంగా భావించి సనాతన హైందవ సంస్కృతిలో ప్రకృతి పరిశీలన, పల్లె ప్రజలు ఆనం దోత్సవాలతో మూడు రోజులపాటు జరుపుకునే మొదటి తెలుగు వారి పండగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగ సూర్య గమనం ఆధారంగా జరుపుకొ ంటామని తెలిపారు. అనంతరం భోగి మంటలు, ముగ్గుల పోటీలు, రంగోలి, పాలు పొంగబెట్టడం వంటి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, డీన్లు, విభాగాధిపతులు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వీరేష్, వీర శంకర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుత్తానరసింహారెడ్డి

60 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వల్లూరు

వీరపునాయునిపల్లి మండలం ఎన్.పాలగిరికి చెందిన ఎన్. గోపీనాథ్రెడ్డి, ఎల్.సుదర్శన్ రెడ్డి, ఈ.సుదర్శన్ రెడ్డి, ఎన్.విశ్వనాథరెడ్డి, టి. శివ నారాయణ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఎన్ పాలగిరికి చెందిన 50 కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారిని పుత్తా నరసింహారెడ్డి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం పుత్తా మాట్లాడుతూ విజయం కోసం కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో వీరపునాయునిపల్లి మండల కన్వీనర్ బైరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గండి ఓబయ్య యాదవ్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ సి చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, కమలాపురం మండల ప్రధాన కార్యదర్శి గుజ్జుల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

కడప అర్బన్ : ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం పిఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామచంద్రారెడ్డిని గెలిపిం చుకుందామని నిర్ణయించారు. పిఆర్‌టియు రాష్ట్ర బాధ్యులు గుజ్జల తిరుపాల్, రామకృష్ణం రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథరెడ్డి మోపూరు వెంకట శివారెడ్డి, డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగభూషణ్ రెడ్డి, విజయ్ కుమార్, వైయస్ఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు అమర్, ఎస్ ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, గంగరాజు యాదవ్, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, సుబ్బరాజు యాదవ్, అపూస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పిఆర్టియు గౌరవాధ్యక్షులు గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపా ధ్యాయుల సమస్యలకు పరిష్కరిస్తానని, వీటినే మేనిఫెస్టోలో పెట్టి అమలు చేస్తానని చెప్పారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య త్వరితగతిన పరిష్కరించి ఉప విద్యాశాఖ అధికారి పోస్టులను, డైట్ లెక్చరర్స్ పోస్టులను, జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ పోస్టులను, మండల విద్యాశాఖ అధికారుల పోస్టులను భర్తీ చేయుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు. వీటితోపాటు 17 సమస్యలు, కోర్కెల డిమాండ్లకు కట్టుబడి ఉన్నానని తెలిపారు.

వాహనదారులకు కరపత్రాలు పంపిణీ

కడప : నగరంలోని జియాన్ కళాశాల ఎదురుగా శుక్రవారం అమీన్‌పీరా, కరిముల్లా ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన పత్రాలను వాహనదారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు వారు ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు. అతి వేగంగ ప్రయాణించ వద్దని, ప్రమాదాలకు గురికాకుండా చెప్పారు.

ఎస్ఆర్-1ను సందర్శించిన ఎమ్మెల్యే, జెసి

ప్రజాశక్తి - దువ్వూరు

మండల పరిధిలోని చల్లబసాయపల్లె సమీపాన ఉన్న ఎస్ఆర్-1 (తెలుగుగంగ జలాశయం)ను శుక్రవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తెలుగుగంగ ఎస్ఇ శారద, ఇఇ బాలాజీతో మాట్లాడుతూ డ్యాం గురించి తెలుసుకున్నారు. నిధులు గురించి, ఆయకట్టు కాలువల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఆర్-1 నుంచి ఎస్ఆర్-2 ప్రాజెక్టు దగ్గరికి వెళ్లారు. కార్యక్రమంలో తెలుగు గంగ డిఇలు ప్రసాద్, కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు సంగన లక్ష్మీనారాయణరెడ్డి, సంఘన హరినాథ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐరగంరెడ్డి శంకర్‌రెడ్డి, తెలుగుగంగ అధికారులు పాల్గొన్నారు.


ఎస్ఆర్-1ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

జిఒ సస్పెన్షన్ హర్షణీయం

ప్రజాశక్తి - వేంపల్లె

ఎపి ప్రభుత్వం రహదారులపై బహిరంగ సభలు, ర్యాలీల నిర్వహణకు అనుమతులివ్వకుండా ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జిఒ వన్‌ని ఈనెల 23 వరకు సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ఇప్పటికైనా జిఒ వన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సరుకు, ప్రయాణీకుల రవాణా వాహనాలపై త్రైమాసిక రోడ్డు టాక్స్‌ను 30 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం గర్హనీయమన్నారు. చాలా మంది లారీ ఓనర్లు దివాలా స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిలో రోడ్డు టాక్స్ 30 శాతం పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది కార్మిక కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్నట్లు ఆయన వివరించారు. పెంచిన త్రైమాసిక రోడ్డు టాక్స్‌ను ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి కోరారు. పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించడంతోపాటు గ్రీన్ టాక్స్ తగ్గించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

వ్యవసాయ శాస్త్రవేత్తగా మైదుకూరు వాసి

ప్రజాశక్తి - మైదుకూరు


కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖలో వ్యవసాయ శాస్త్రవేత్తగా తమ మనవడు (మాచనూరు రామయ్య కుమారుడు) ఎంపికైనట్లు మైదుకూరుకు చెందిన మాచునూరు రవితేజ నియామకమైనట్లు గొళ్లెల్ల నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గొళ్ల నారాయణ మాట్లాడుతూ ఆల్ ఇండియా లెవెల్‌లో జరిగిన వ్యవసాయ శాస్త్రవేత్తల పోటీ పరీక్షల్లో రెండవ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజను బంధువులు, సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.


డాక్టర్ రవితేజ

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆర్‌టిపిపి కాంట్రాక్ట్ కార్మికుల జెఎసి నాయకులు శుక్రవారం ఆర్‌టిపిపి డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజుకు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ జిఒ నంబర్ 11లో ఉన్న వారిని జిఒ నంబర్ 409లోకి తీసుకోవాలని కోరారు. క్రమబద్ధీకరణ అనేది ప్రభుత్వం తీసుకోవలసిన ప్రక్రియ అని, దానిపై చర్య జరుగుతుందని డైరెక్టర్ తెలిపారు. జిఒ 11లో ఉన్నవారిని అవకాశం వచ్చినప్పుడు 409లోకి తీసుకుంటామన్నారు. ఇందుకు జెఎసి నాయకులు మాట్లాడుతూ తమ సమస్యను ఉన్నతాధికారుల, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. దీనికి డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.


డైరెక్టర్‌తో మాట్లాడుతున్న జెఎసి నాయకులు

హస్తకళల ఎగ్జిబిషన్ ఏర్పాటుకు పరిశీలన

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రముఖ పర్యాటక కేంద్రం గండికోటలో ఎగ్జిబిషన్, నూతన లేపాక్షి ఎంపోరియం ఏర్పాటుకు శుక్రవారం పట్టణంలోని స్థానిక గంగమ్మ గుడి సమీపంలో ఉన్న వైఎస్ఆర్ కూరగాయల మార్కెట్ భవన సముదాయాన్ని రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగింజల విజయలక్ష్మి పరిశీలించారు. అలాగే పాత బస్టాండ్, మీ-సేవ భవనాన్ని ఆమె తన బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్త కళాకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి సారథ్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సహకారంతో మరింత కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న హస్తకళాకారులను ప్రోత్సహించేందుకు జిల్లాలో మరిన్ని ఎంపోరియంలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన పులివెందులలో సైతం ఎంపోరియం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు లేపాక్షి పోరియం మేనేజర్ తిమ్మయ్య, కడప ఎంపోరియం ఇన్‌ఛార్జి హుస్సేన్, మాజీ కౌన్సిలర్ జనార్దన్, రాఘవ, ధరణి, శేఖర్ పాల్గొన్నారు.


భవన సముదాయాన్ని పరిశీలిస్తున్న హస్తకళల చైర్‌పర్సన్

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని రంగనాథ స్వామి ఆలయంలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిఎం హైస్కూల్లో 1998 బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం కలుసుకున్నారు. నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకుంటూ కుశల ప్రశ్నలు, ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు.

చాపాడులో...: ఎప్పుడు తమతో పాటు చదువుకున్న తోటి స్నేహితులు ఒక్కసారి కలవడం ఎంతో సంతోషంగా ఉంటుందని ఎస్ఐ డాక్టర్ నాయక్ తెలిపారు. మండలంలోని లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు శుక్రవారం కళాశాల ఆవరణలో కలిశారు. ముఖ్యఅతిథిగా ఎసిఐ మాట్లాడుతూ 25ఏళ్ల తర్వాత పాత స్నేహితులు ఒకచోట కలిస్తే ఆ సందర్భం ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. పూర్వ విద్యార్థులు తరచూ కలిసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విఆర్ఎ మృతి

ప్రజాశక్తి - లింగాల

మండలంలోని పెద్ద కూడల గ్రామంలో విద్యుదాఘాతంతో విఆర్ఎ ప్రతాప్ (37) మృతి చెందారు. ప్రతాప్ తనకున్న పొలంలో గడ్డి నివారణ మందులు పిచికారి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు కాలికి తగిలి పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పులివెందుల ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రతాప్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ శేషారెడ్డి, వీఆర్‌ఓలు, సిబ్బంది వెళ్లి ప్రతాప్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. దహన సంస్కారాల కోసం రూ.15వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతునికి భార్య సంతోషమ్మ ఇద్దరు కుమారులున్నారు.


ప్రతాప్ (ఫైల్‌ఫోటో)

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు..!

- రెండురోజుల వ్యవధిలో అమ్మానాన్నలను కోల్పోయిన చిన్నారులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రెండు రోజుల వ్యవధిలో అమ్మానాన్నలను కోల్పోయి అనాథలుగా మిగిలిన అక్కా తమ్ముడును చూస్తే ఎవరికైనా అయ్యోపాపం అనిపించకమానదు. రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బాపనపల్లె దస్తగిరి(40), లక్ష్మిదేవి (35) ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి వివాహమై దాదాపు ఎనిమిదేళ్లు. దస్తగిరి ట్రాక్టర్ డ్రైవర్‌గా చేసూత కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. వీరు ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత్‌నగర్‌లో ఉంటున్నారు. ఈ దంపతులకు కరిష్మా (4), దస్తగిరి(2) ఇద్దరు పిల్లలు. ఇక్కడే ఉండాలని దస్తగిరి పక్కా ఇంటిని కూడా నిర్మించుకుంటున్నారు.


అనాథలుగా ఉన్న అక్కాతమ్ముడు

అన్యోన్యంగా సాగుతున్న వారి సంసారంలో అనారోగ్యం కాటేసింది. అనా రోగ్య కారణంగా లక్ష్మిదేవి రెండు రోజుల క్రితం చనిపోయింది. దస్తగిరి కూడా అనారోగ్య కార ణంగానే గురువారం మృతి చెందాడు. రెండు రోజుల వ్యవధిలోనే అమ్మానాన్నలిద్దరూ చని పోవ డంతో చిన్న పిల్లలు దిక్కులేనివారయ్యారు. పిల్లల నానమ్మ 70ఏళ్ల వయసులో నిస్స హాయస్థితిలో ఉంది. పేదరికంతో అంత్య క్రియ లకు కూడా స్థోమతలేకపోవడంతో స్థానిక ముస్లిం అభివృద్ధి సంఘం సభ్యులు చొరవ చూపి చందా లేసుకొని శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. అమ్మానాన్నలిద్దరినీ కోల్పోయిన చిన్న పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

సంప్రదాయానికి సంక్రాంతి పండుగ ప్రతీక అని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సిబిఐటి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శుక్రవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ట్రెడిషనల్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలు ఇంటికి వచ్చిన వేళ అని అన్నారు. ఉపాధి కోసం ఏ ప్రాంతాలకు వెల్లిన సంక్రాంతికి స్వగ్రామాలకు చేరుకుంటారన్నారు. సిబిఐటిలో సంక్రాంతి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సిబిఐటి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ పురాతన కాలం నుంచి వస్తున్న సంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులు తప్పక తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్, గాలి పటాలు, బొం గరాలు తిప్పడం, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకటు ్టకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ముఖ్యఅతిథులను సన్మానించారు.


భోగిమంటలు వేస్తున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే, కళాశాల యాజమాన్యం

ఎస్‌విడిసిలో సంక్రాంతి సంబరాలు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ ఆర్కాటవేముల నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. ముందుగా భోగి మంటలను వేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీకాంత్‌రెడ్డి, రాంమోహన్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కృష్ణవేణి, గౌరీశంకర్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలు అన్నదమ్ములతో సమానం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

నా కార్యకర్తలే నాకు అన్నదమ్ములతో సమానమని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం మైలవరం మండల వైసిపి నాయకులు, సచివాలయ నూతన కన్వీనర్లు, వాలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన మరింత చేరువ చేశారని తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో క్లిష్ట పరిస్థితుల్లో సైతం కార్యకర్తలు పట్టుదలతో పనిచేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించడం మరువలేనిదన్నారు. కార్యకర్తలు లేకపోతే తనకు ఈ ఎమ్మెల్యే పదవి వచ్చేదే కాదన్నారు. తాను ప్రజలకు సేవకుడ్ని అన్నారు. తనది పార్టీ మారే సంస్కృతి కాదన్నారు. నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం స్పందించి ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు ప్రకటించిందన్నారు. ఈనెల 27న ఉక్కు ఫ్యాక్టరీ పనులు ప్రారంభమవుతాయన్నారు. సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు మరింత పట్టుదలతో పనిచేసి 2024లో మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత వారిపై ఉందన్నారు. అవకాశవాద రాజకీయాలు, పూటకో పార్టీ మారేవారికి అవకాశం లేకుండా చూడాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు దొడియం విష్ణువర్ధన్‌రెడ్డి, దన్నవాడ మహేశ్వర్‌రెడ్డి, శివగురివి ఒడ్డి, మైలవరం జడ్పిటిసి మహాలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, వైస్ చైర్మన్ సుబ్బరాయుడు, భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

మైలవరం : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దొమ్మరనంద్యాల సచివాలయం పరిధిలో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింలు ఎమ్మెల్యేను సన్మానించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరిస్తూ అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, వై శివభాస్కర్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, రామాంజనేయ యాదవ్, జడ్పిటిసి మహాలక్ష్మి, జగదీశ్వర్‌రెడ్డి, చంద్రమౌళి, ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని చింతలమడుగుపల్లె గ్రామంలోని పక్కీర్‌పల్లెకు చెందిన ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసినట్లు మాజీ ఎంపి టిసి గంగ రాజు తెలిపారు. సయ్యద్ చిన్న ఖాసీంవలి, పఠాన్ అబ్దుల్ సలాంకు అంద జేశారు. పులివెం దుల లోని పార్టీ కార్యా లయం లో వైఎస్ బంధు వు జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా గంగ రాజు సమక్షంలో బాధితులకు చెక్కులు అందజేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ వచ్చేందుకు సహకరించిన ఎంపీ అవినాష్‌రెడ్డి, జడ్పీటిసి రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డికి మాజీ ఎంపిటిసి గంగరాజు కృతజ్ఞతలు తెలిపారు.


సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న జనార్ధన్‌రెడ్డి

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఇద్దరికి సియంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రాచమల్లు అందజేశారు. సుధాకర్‌కు రూ.2లక్షలు, మద్దిలేటమ్మకు రూ.1.20లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికం వల్ల ప్రాణాలు పోగొట్టుకోవడం అన్నది భరించరాని మాట అన్నారు. ఇది ముఖ్యమంత్రి జగన్‌తోపాటు తాను ఎంతమాత్రం సహించేదిలేదన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సహకరించిన జగన్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

40 కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి సమక్షంలో సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో నాయీ బ్రాహ్మణులకు సంబంధించిన సుమారు 40 కుటుంబాలు వైసిపిలో చేరాయి. సుబ్రహ్మణ్యం, సుధీర్, మధు, బంగారు వ్యాపారి గోపాల్, వారికి సంబంధించిన కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి సానబోయిన శేఖర్‌యాదవ్, ఉపసర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, ఎంపిటిసి పల్లా లక్ష్మీదేవి, మాజీ సర్పంచు గోపిరెడ్డి రమణయ్య, లాయర్ సుబ్బయ్య, వైసిపి నాయకుడు సెల్ సుబ్బయ్య, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆగడాలకు హద్దేలేదు : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అధికార పార్టీ ఎమ్మెల్యే చేస్తున్న ఆగడాలకు హద్దేలేదని టిడిపి ఇన్‌ఛార్జి ఉక్కు ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు శ్రీనివాస్ నగర్‌లో శుక్రవారం ఆయన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు వివరించారు. ఎమ్మెల్యే చేస్తున్న ఆగడాలకు 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ముక్తియార్, ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, రాజుపాలెం కన్వీనర్ దనిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, 8 వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, సురసుర శ్రీనివాసులు, మధు, ఖదీర్, ఘఫుర్, సురసుర సాలయ్య మాజీ కౌన్సిలర్, వెంకటరమణ పాల్గొన్నారు.

22 నుంచి మహా కుంభాభిషేకం

ప్రజాశక్తి - మైదుకూరు


ఈనెల 22నుంచి 27వ తేదీ వరకు మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్‌గుప్తా తెలిపారు. స్థానిక అమ్మవారిశాలలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి హిందూ దేవాలయంలో 12ఏళ్లకోసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలియుగంలో చండీ హెూమం చాలా ప్రత్యేకమైనదన్నారు. అనంతరం మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో దరిశా వరహాలుగారి సునీల్‌కుమార్, ఎల్లవల్లి హరికిషన్, ఎలిశెట్టి ప్రసాద్, దొంతు వెంకటసుబ్బయ్య, పెండేకంటి సంజీవ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సభ సభ్యులు

ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఒఎస్‌డి, పాడా అనిల్‌కుమార్‌రెడ్డి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులను సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో మెగా లేఅవుట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలోనే ఆధునికంగా ఈ కాలనీ రూపొందించాలని మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారన్నారు. సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నిర్మాణ పనులు ఏ దశలో ఎన్ని ఉన్నాయనే విషయాలను డిప్యూటీ ఇంజనీర్ బాల గంగన్నను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డి, ఎఇ సంజీవ రాయుడు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

ఇకెవైసి నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రతి రైతు ఇకెవైసి నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఎఒ జి.నాగలక్ష్మి సూచించారు. స్థానిక మండల వ్యవసాయ శాఖ భవనంలో శుక్రవారం మండల అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2022 రబీలో సాగు చేసిన పంటలను ఇక్రాప్ నమోదు చేయించుకున్న వారికే పీఎం కిసాన్ పథకం వర్తిస్తుందన్నారు. రైతులు ఆర్‌బికెల్లో తప్పనిసరిగా ఇకెవైసి నమోదు చేయించుకోవాలన్నారు. మండల అడ్వైజరి కమిటీ చైర్మన్ రామాంజనేయులు రెడ్డి మాట్లాడుతూ 2022 రబీలో రైతులు ఎంతమంది తమ పంటలను ఇక్రాప్ చేయించుకున్నారో నాగలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించే ధాన్యం నిల్వల కోసం గోడౌన్లు నిర్మించాలని ఆయన అధికారులను కోరారు. ప్రతి రైతుకు రాయితీతో డ్రిప్ పరికరాలను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు జగన్మోహన్‌రెడ్డి, ఆర్‌బికె ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఒ నాగలక్ష్మి

నేటి నుంచి మకర సంక్రాంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - చాపాడు

జిల్లాలో పెన్నానది, కుందునది సంగమ స్థావరం మండల పరిధిలోని వెదురూరు వద్ద ఆది మునీశ్వరులచే నిర్మింపబడిన శ్రీ పార్వతీదేవి సమేత సంగమేశ్వరస్వామి దేవస్థాన ఆవరణలో శనివారం నుండి మంగళవారం వరకు 4రోజులపాటు మకర సంక్రాంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి మయూరి నాట్య కళా మండలి వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆదివారం ఏకపాత్రాభినయ పోటీలు, శివసాయి ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 16న గ్రామోత్సవం, చెక్కభజన, బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ఇఒ డి వెంకటరమణారెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

దోమల నివారణకు చర్యలు

లింగాల : దోమల నివారణకు ప్రతి ఒక్కరూ తగు చర్యలు చేపట్టాలని పులివెందుల సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య సూచించారు. ఇప్పట్ల గ్రామంలో శుక్రవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. మురికి నీటిలో స్ప్రే చేశారు. దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగీ లక్షణాలు కనిపిస్తే పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.


దోమల నివారణ మందు చల్లుతున్న సిబ్బంది

ఆకట్టుకున్న అమ్మవారి అలంకరణ

వేంపల్లె : స్థానిక అమ్మవారిశాలలోని కన్యకాపరమేశ్వరి విగ్రహానికి సుగంధ ద్రవ్యాలతో చేసిన అలంకరణ ఆకట్టుకుంది. ధనుర్మాస పూజల్లో భాగంగా శుక్రవారం ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహానికి యాలకలు, లవంగాలతో ఆలకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజరావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు హరికృష్ణ, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు భాగ్యేశ్వరమ్మ, కార్యదర్శి సంధ్యారాణి, సహాయ కార్యదర్శి నిర్మల, కార్యవర్గ సభ్యులు వాణి, శైలజ, లక్ష్మీదేవి, ఆలయ నిర్వహకులు మిట్టా మోహన్‌రావు, కామిశెట్టి ప్రవీణ్‌కుమార్, దొంతు సతీష్ పాల్గొన్నారు.

15న ముగ్గుల పోటీలు

మైదుకూరు : సంక్రాంతి సంబరాల సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రగతి కళా నిలయం అధ్యక్షుడు ఎ.వీరాస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ మహిళలు పాల్గొనాలని సూచించారు. విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు.